368) శ్రీ

ప॥ ఇట్టివాడవు సులభమెట్లా నైతివో కాక । అట్టినీదయ దలచి అరుదయ్యీ నాకు ॥

చ॥ యేమేమి చదువ్వలె నెందరి నడుగవలె । ఆముక నిన్ను దెలిసేయందు కొరకు ।
భూమిలోన నెంతేసి పుణ్యములు సేయవలె । కామించి నీపై భక్తిగలిగేటికొరకు ॥

చ॥ యెన్ని జన్మాలెత్తవలె నెందెందు వెదకవలె । కన్నుల నీసాకారము గనేకొరకు ।
వున్నతి నెంతగాలము వొగ్గి కాచుకుండవలె । విన్నవించి నీసేవ వేడుకొనేకొరకు ॥

చ॥ యేదేది యెఱగవలె యెట్లభ్యసించవలె । నీదాసుడనిపించుకొనేటివరకు ।
సాదరాన శ్రీవేంకటేశ్వర నన్ను మన్నించితి- । వేదెస బొగడవలె యింతసేసేకొరకు ॥